# దారుణ హత్య...



- భార్య గొంతు కోసి హత్య చేసిన భర్త
- కుటుంబం కలహాలే కారణం.?

**టి మీడియా,నవంబర్ 20, ఖమ్మం**

ఖమ్మం నగరంలో దారుణ సంఘటన చోటుచేసుకుంది. కట్టుకున్న భార్యను కత్తితో గొంతుకోసి దారుణానికి ఒడిగట్టారు. గురువారం ఈ సంఘటన తీవ్ర చర్చకు దారితీసింది. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...చింతకాని మండలంలోని నేరేడు గ్రామానికి చెందిన గోగుల భాస్కర్‌తో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జగ్గయ్యపేటకు చెందిన సాయివాణి(31)కి కొన్నేళ్ల క్రితం వివాహమైంది. వీరికి కుమార్తె, కుమారుడు ఉన్నారు. గత నెలరోజులుగా వీరి కాపురంలో కలహాలు రావడంతో ఖమ్మం నగరంలో సాయి వాణి విడిగా ఉంటుంది. సాయి వాణి ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో నర్స్‌గా



మిగతా 3లో

ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 15
సంచిక : 87
పేజీలు : 3

శుక్రవారం, నవంబర్ 21, 2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

# సమన్వయంతో ముక్కోటి మహోత్సవాలు

**జిల్లా అధికారులతో కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సమీక్ష**

**టి మీడియా,నవంబర్ 20,భద్రాచలం:** అధికారులందరు సమన్వయంతో కలిసి ముక్కోటి ఏకాదశి మహోత్సవాలు సజావుగా ప్రశాంతంగా జరిగేలా అధికారులకు అప్పగించిన విధులను అంకితభావంతో కలిసి పనులు చేసి విజయవంతం అయ్యేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. గురువారం నాడు సబ్ కలెక్టరేట్ కార్యాలయంలో ముక్కోటి ఏకాదశి మహోత్సవాలు నిర్వహణ పై జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ శాఖల అధికారులకు నిర్దేశించిన పనులను ఎలాంటి లోటుపాట్లు లేకుండా సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. మహోత్సవ ఏర్పాట్లు పర్యవేక్షణ దేవస్థానం, రెవెన్యూ, పోలీస్ శాఖ అధికారుల సమన్వయంతో పనిచేయాలని అన్నారు. తెప్పోత్సవము, ఉత్తర ద్వారా దర్శనం బందోబస్తు ఏర్పాట్లు పోలీస్ శాఖ చేపట్టాలని, భక్తులకు ఇబ్బందులు కలగకుండా నామమాత్రపు ధరలతో సౌకర్యాలు కల్పించే విధంగా లాడ్జి, హోటల్ యజమానలనులతో సమావేశం నిర్వహించి ధరల నిర్ణయించాలని సబ్ కలెక్టర్‌కు సూచించారు.ఆలయ పరిసరాల్లో సీసీటీవీ లు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. భద్రాచలం, దుమ్ముగూడెం లోని దేవాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని సూచించారు. భక్తులు మహోత్సవాలు వీక్షణకు ఎల్ఈడి స్క్రీన్స్ ఏర్పాటు చేయాలని, హంస వాహనం తనిఖీ చేసి ధృవీకరణ



నివేదిక సమర్పించాలని ఇరిగేషన్ ఈ ఈ ని ఆదేశించారు. హంస వాహనంలోకి పరిమిత సంఖ్యలో మాత్రమే అనుమతించాలన్నారు. భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా పటిష్ట బారికేడ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆహార పదార్థాలు నాణ్యతను తనిఖీ చేసి నివేదిక అందజేయాలని ఆహార తనిఖీ, తూనికలు కొలత శాఖల అధికారులను ఆదేశించారు.భద్రాచలం పట్టణంలో మరియు పర్ణశాలలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. దుమ్ముగూడెంలో ప్రత్యేక టీములను ఏర్పాటు చేసి పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ప్రతి సెక్టార్‌కు ఏర్పాట్లు పర్యవేక్షణకు జిల్లా అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించనున్నట్లు తెలిపారు. భక్తులకు సురక్షిత మంచినీరు సరఫరా చేయాలని చెప్పారు. భక్తులకు బస్సులు, రైల్వే సమయాలను, అలాగే జిల్లాలోని ప్రముఖ దర్శనీయ స్థలాలను తెలియజేయు చార్టులు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున ఎటువంటి లోటుపాట్లు రాకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. భక్తులు వాహనాలను పార్కింగ్ చేయడానికి ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలాలకు సైనేజ్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని చెప్పారు.భద్రాచలం కరకట్ట,తెప్పోత్సవం వైకుంఠ ద్వార దర్శనం దగ్గర టాయిలెట్లు ఏర్పాట్లు చేయాలని, ప్రస్తుతం భక్తుల కోసం ఏర్పాటుచేసిన టాయిలెట్లు సరిపడా ఉండేలా చూసుకోవాలని, అవసరమైతే ఐటిసి వారి సహకారంతో టెంపరరీ టాయిలెట్లు ఏర్పాటు చేయాలని అన్నారు. ఏకాదశి కార్యక్రమాలతో పాటు భక్తులు దర్శనీయ స్థలాలకు వెళ్లే విధంగా అలాగే ఈసారి భద్రాచలం పర్యాటక కేంద్రం అభివృద్ధి పరచుటకు బుజ్జి గొప్ప, బెండలపాడు, రథం గుట్ట, పగిడేరు ప్రాంతాలను

మిగతా 3లో



## ఫుట్‌పాత్‌లను తోడేస్తున్నారు

- మిషన్ భగీరథ పేరిట పెకిలిస్తున్నారు.
- ఆదమరిస్తే యాక్సిడెంట్

**టీ మీడియా, నవంబర్ 20,భద్రాద్రి బ్యూరో:** భద్రాద్రి జిల్లాలో గత కొన్ని నెలలుగా, కొత్తగూడెం పరిసర ప్రాంతంలోని పలు వార్డుల లో, (డివిజన్) లలో పంచాయతీలలో, మిషన్ భగీరథ పేరిట తవ్వకాలు చేపట్టి ప్రజలకు,ఆటంకం కలిగిస్తున్నారు. రాత్రి వేళల్లో వాహనదారులు ఆదమరిస్తే చాలు పాతాళానికి పోవాల్సిందే. కొన్ని నెలలుగా ఈ మిషన్ భగీరథ పనులను జిల్లా వ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్నాయి.వీటికి పలు రకాల మరమ్మత్తులు సైతం చేస్తున్నారు ఇది హర్షించదగినటువంటి విషయమే.ప్రజలకు మిషన్ భగీరథ పేరిట నీళ్లను అందిస్తున్నటువంటి ఒక మంచి అవకాశంగా చెప్పుకోవచ్చు. ఇదే అదునుగా ఎక్కడపడితే అక్కడ కాలువల తవ్వేసి పైప్లైన్ వేసి,అవి పూడ్చి పూడ్చినట్టుగా, అలా వదిలేసి ప్రజలను ఇబ్బందుల కు గురించేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నిస్తున్నారు ప్రజలు.

మిగతా 3లో



## నిబంధనలు పాటించే ధాన్యం కేటాయింపు

- అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి

**టి మీడియా,నవంబర్ 20,ఖమ్మం సిటీ బ్యూరో:**నిబంధనలు పాటించే రైస్ మిల్లర్లకే ధాన్యం కేటాయించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.అదనపు కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోలుపై రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులతో గురువారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూలి ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ ఆశించిన స్థాయిలో సజావుగా జరగడం లేదని తెలిపారు. జిల్లాలో ఉన్న 71 రైస్ మిల్లుల్లో ఇప్పటి వరకు 63 రైస్ మిల్లర్లు మాత్రమే బ్యాంకు గ్యారంటీ లు సమర్పించారని, మిగిలిన 8 మిల్లులకు ఎట్టి పరిస్థితులలో ధాన్యం కేటాయింపులు జరగవని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. 8 మిల్లులు గతంలో పెండింగ్ ఉన్న రైస్ డెలివరీ పూర్తి చేసి, బ్యాంక్ గ్యారంటీలు సమర్పిస్తే ఖరీఫ్ సీజన్

మిగతా 3లో





## పశు వైద్యశాలలో రోజుకో ఘటన

- పశువులతో నిరసన
- మారని పశు వైద్యురాలి తీరు

**టీ మీడియా, నవంబర్ 20,సింగరేణి(కారేపల్లి):** పశువైద్యశాలలో పరిస్థితి రోజురోజుకు చేయి దాటిపోతుంది. రోజుకో ఘటన వెలుగులోకి వస్తుంది. వైద్యురాలి తీరుపై ప్రజలలో విమర్శలు వెళ్ళువెత్తుతున్నాయి. వివరాలలోకి వెళ్తే .మండల కేంద్రంలోని పశువైద్యశాలలో రైతులు తీసుకువచ్చిన మూగజీవాలకు యముడిలాతయారైందని పలువురు రైతులు వైద్యశాల ముందు ఆందోళనకు దిగారు. వైద్యురాలు వ్యాక్సిన్లు, సూదులు వేసిన తర్వాత



మూగజీవాల కాళ్లు చచ్చుబడిపోయి చనిపోతున్నాయని వాపోయారు. ఇన్ని సంవత్సరాల నుండి మూగజీవాలకు ఏ రోగం వచ్చిన ఈ దవాఖానకు తీసుకువస్తే నయమయేదని కానీ ఇప్పుడు ఈ వైద్యురాలు వచ్చిన దగ్గర నుంచి వాటి ప్రాణాలే పోతున్నాయని లబోదిబోమంటున్నారు. రోజుకు ఒక మూగ ప్రాణం బలవుతుందని , ఈ వైద్యురాలు ఇంకా ఇదే వైద్యశాలలో వైద్యం చేస్తే ఇంకా ఎన్ని మూగ ప్రాణాలు బలవుతాయో ప్రశ్నార్థకంగా మారింది.మాకు ఈ వైద్యురాలు వద్దు , ఈ వైద్యురాలని మార్చి వేరే వైద్యులను ఈ దవాఖానకు తీసుకువచ్చి మాకు తగిన న్యాయం చేయాలని పలువు రైతులు దవాఖానముందు ఆందోళన చేశారు.ఈ విషయంపై పై అధికారులు ఇప్పటికైనా స్పందిస్తారో లేదో వేచి చూడా

మిగతా 3లో

# చీరలే కాదు రూ.2500 హామీ అమలు చేయాలి




## రద్దుచేసిన ఆర్టీసీ బస్‌లను పునరుద్ధించాలి - ఐద్వా

**టీ మీడియా, నవంబర్ 20, సింగరేణి (కారేపల్లి) :** మహిళలకు బతుకమ్మ చీరలే కాదు మహిళలకు ఇచ్చిన రూ.2500 హామీని అమలు చేయాలని ఐద్వా వైర డివిజన్ అధ్యక్షురాలు కొండబోయిన ఉమావతి డిమాండ్ చేశారు. గురువారం సురపాక ధనమ్మ అధ్యక్షతన కారేపల్లిలో జరిగిన ఐద్వా సమావేశంలో ఉమావతి మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు ను ప్రభుత్వం మరిచిందన్నారు. మహిళలను లక్షాధికారులు చేసే మహాలక్ష్మి పథకం అమలుకు నోచుకోలేదని, అమలు చేస్తున్న ఉచిత బస్ ప్రయాణం పల్లెవాసులకు అందటం లేదన్నారు. బస్సుల సంఖ్య తగ్గించడంతో ప్రయాణం కష్టతరంగా మారిందన్నారు. కారేపల్లి మండలంలో ఖమ్మం- గాదెపాడు, ఖమ్మం - చీమలపాడు బస్‌లను రద్దు చేసి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. ఉచిత ప్రయాణం నుండి తప్పించుకోవటానికే ఆర్టీసీ బస్‌ల రద్దు చేపట్టారన్నారు. బస్‌ల రద్దుతో ప్రయాణికులతో పాటు విద్యార్థులు చదువులకు దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టీసీ అధికారులు స్పందించి రద్దు చేసిన ఆర్టీసీ బస్‌లను పునరుద్ధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సీతమ్మ, కరపటి రాంబాయమ్మ,ఐద్వా నాయకురాలు మేకల స్వరూప, పోతర్ల సునీత, చల్ల మల్లమ్మ, అజ్మీర జ్యోతి, వజ్జా లక్ష్మి, కేశగాని నీలిమ, హైమావతి, లలితమ్మ, అరుణ, నిర్మల తదితరులు ఉన్నారు.




## నేడు కారేపల్లిలో చెకుముకి టాలెంట్ టెస్ట్

**టీ మీడియా, నవంబర్ 20, సింగరేణి (కారేపల్లి) :** సింగరేణి మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్టు ను శుక్రవారం నిర్వహించనున్నట్లు జన విజ్ఞాన వేదిక మండల కన్వీనర్ బాలిన వెంకటరెడ్డి, భూక్య రాందేవ్ లు తెలిపారు. చెకుముకి టాలెంట్ టెస్టు ను మోడల్ స్కూల్ కారేపల్లి లో శుక్రవారం మధ్యాహ్నం 1.00 గంటలకు ప్రారంభించటం జరుగుతుందన్నారు. పాఠశాల స్థాయిలో 8,9,10 తరగతిలో ప్రథమ స్థాయి వచ్చిన వారు మాత్రమే మండల స్థాయి టాలెంట్ టెస్టుకు హాజరు కావాలన్నారు.

# ఛాంబర్ విజయం స్ఫూర్తిగా ముందుకు





### -మున్నూరు కాపులకు ఆర్ జె సి కృష్ణ పిలుపు

**టీ మీడియా, నవంబర్ 20,ఖమ్మం:**ఇటీవల అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగిన చాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికల్లో మున్నూరు కాపు కులస్థులు11 మందికి9 మంది వివిధ పదవులకు ఎన్నిక ద్వారా, మరికొంతమంది ఏకగ్రీవంగా ఎన్నిక కావడం హర్షనీయమని ఇదే స్ఫూర్తితో రానున్న ఎన్నికల్లో మున్నూరు కాపులు ఐక్యంగా సత్తా చాటాలని మున్నూరు కాపు సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు గుండాల కృష్ణ పిలుపునిచ్చారు .చాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికల్లో గెలుపొందిన మున్నూరు కాపు కులస్తుల సన్మాన కార్యక్రమం గురువారం సాయంత్రం త్రీ టౌన్ మున్నూరు కాపు సంక్షేమ సంఘం ఆద్వర్యంలో ఆయన నివాసం లో నిర్వహించారు. ఈ సందర్భంగా విజయం సాధించిన మెంతుల శ్రీశైలం, మలిశెట్ వెంకన్న (గీత) , బైరిశెట్టి శ్రీనివాసరావు (టక్ శ్రీను) , యర్రా అప్పారావు, బాసా మల్లికార్జున్, జంగిలిరమణ, వాసంశెట్టి రామారావు, మాటేటి కిరణ్ , మాటేటి రాకేష్ లను మిగతా నాయకులతో కలిసి కృష్ణ ఘనంగా సన్మానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో కూడా మున్నూరు కాపులు పోటీచేసిన చోట మిగతా బీసీలను కలుపుకొని సత్తా చాటాలని పిలుపునిచ్చారు.రాజకీయ పార్టీలు కూడా మున్నూరు కాపులకు సరైన ప్రాధాన్యత ఇవ్వాలని,అప్పుడే తమ మద్దతు వారికి ఉంటుందని స్పష్టం చేశారు.చాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికల్లో గెలుపొందిన మున్నూరు కాపులకు ఈ సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు కొత్తా సీతారాములు,ములగుండ్ల శ్రీహరి,కనకం జనార్దన్, తోట రామారావు,మాటేటి నాగేశ్వరరావు,రాకం శ్యామ్, చౌడపువెంకటేశ్వర్లు,ఉప్పు మోహన్ రావు, నూనె శశిధర్,యువజన నాయకులు మాటెటి రవి,17వ డివిజన్ అధ్యక్షులు పగడాల మోహన్రావు 27వ డివిజన్ అధ్యక్షులు మూగల శ్రీనివాసరావు 28వ డివిజన్ అధ్యక్షులు నాయిని నరసింహారావు 29వ డివిజన్ అధ్యక్షులు ఎర్ర అశోక్ 31 డివిజన్ అధ్యక్షులు శెట్టి రమేష్ 32వ డివిజన్ అధ్యక్షులు సత్యనారాయణ 33 వ డివిజన్ అధ్యక్షులు మార్త నరసింహారావు 34వ డివిజన్ అధ్యక్షులు కోయిల వీరభద్రం 35వ డివిజన్ అధ్యక్షులు వెన్న పండు 36వ డివిజన్ అధ్యక్షులు వెనిగల భాస్కర్ 46వ డివిజన్ అధ్యక్షులు కనకం భద్రయ్య 47వ డివిజన్ అధ్యక్షులు మాటేటి రామారావు 48వ డివిజన్ అధ్యక్షులు శాబాసు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.




## బాధితులకు ఫోన్ల అప్పగింత

### -సిఐ వద్దేపల్లి మురళీ

**టీ మీడియా, నవంబర్ 20, ముదిగొండ :**ముదిగొండతో పాట మండల పరిధిలోని ఆయా గ్రామలకు చెందిన కొందరు ఫోన్లు పోగొట్టుకున్నారు. అందులో 5 మొబైల్ ఫోన్లను సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ ద్వారా ట్రాక్ చేసి గురువారం బాధితులకు అప్పగించినట్లు సీఐ మురళీ తెలిపారు. సెల్ ఫోన్ల విలువ లక్ష రూపాయలు ఉంటుందన్నారు. సెల్ ఫోన్ల రికవరీలో కీలకంగా వ్యవహరించిన పోలీసు సిబ్బందిని ఆయన అభినందించారు. తమ సెల్ ఫోన్ లను రికవరీ చేసి అప్పగించిన సీఐ మురళీకి బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ హరిత, ఏఎస్ఐ శ్రీనివాసులు ఉన్నారు.

## వృద్ధులకు దుప్పట్ల పంపిణీ



**టి మీడియా,నవంబర్ 20,బోనకల్లు** :మండల కేంద్రంలో ఉన్న ఫోర్ ఫీలింగ్ కేర్ సెంటర్ వృద్ధాశ్రమం నందు,నవ శకం వ్యవస్థాపక అధ్యక్షులు మేకల రమేష్ ఆధ్వర్యంలో, బోనకల్లు, చింతకాని, ముదిగొండ, మండలాల ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది, ఈ యొక్క కార్యక్రమంలో నవ శకం వ్యవస్థాపక అధ్యక్షులు మేకల రమేష్, చింతకాని మండలం నవసేకం ఇన్చార్జి, అంబేద్కర్ నాగరాజు,బోనకల్లు నవ శకం ఇన్చార్జి తోటపల్లి సురేష్, ముదిగొండ మండల ఇన్చార్జి, నారా బాబు సైదులు, మరియు చింతకాని మండలం మాజీ ఎంపీపీ, పూర్ణయ్య,మరియు అమ్మ శ్యాము,, బోనకల్లు సిపిఐ మండల అధ్యక్షులు, ఎండల ఆనందరావు, కలకోట ఎంపీటీసీ, కనకయ్య, తోటపల్లి తిరుపతిరావు, మాజీ ముఖేష్, ఇరుగు పుల్లారావు, మంద అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## సాయి మందిరంలో ప్రత్యేక పూజలు అన్నదానం

**టి మీడియా,నవంబర్ 20,కోదాడ**



మండల పరిధిలోని నల్లబండ గూడెం గ్రామం సాయి మందిరంలో దేవాలయ చైర్మన్ నలపాటి నరసింహారావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాతలు నలపాటి నరసింహారావు శేషారత్నం, బట్టు రమణ శారద దంపతులు అన్నదాతలుగా వ్యవహరిస్తూ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం దేవాలయ చైర్మన్ మాట్లాడుతూ ప్రతి గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నదానానికి సహకరిస్తున్న దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాల్సిందిగాని కోరారు. ఈ కార్యక్రమంలో రంగారావు, శరభయ్య, ఆదినారాయణ, పూర్ణ, శ్యాం, నలపాటి శ్రీను, పాల్గొన్నారు.



## కాంగ్రెస్ కార్యకర్త బంక బొందయ్య మృతి

**టీ మీడియా నవంబర్ 20 ముదిగొండ**

వెంకటాపురం గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు బంక బొందయ్య గారు అనారోగ్య కారణాలతో బుధవారం సాయంత్రం వారి స్వగృహంలో మరణించారు. వారి పార్థివ దేహానికి కాంగ్రెస్ పార్టీ జండా కప్పి పూలమాలలు వేసిపార్థివ దేహానికి నివాళులు అర్పించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ గారు గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరావు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బొందయ్య గారు జీవితాంతం కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు పనిచేసారన్నారు. నిజాయితీ గల నాయకున్ని పార్టీ కోల్పోయిందని కాంగ్రెస్ పార్టీ కీ చేసిన సేవలను కొనియాడారు బొందయ్య గారి మరణం పార్టీ కీ వారి కుటుంబానికి తీరని లోటని వారి కుటుంబానికి ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. వారి కుటుంబసభ్యులను ఓదార్చి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారితోపాటు మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొమ్మినేని రమేష్ బాబు గారు మాజీ జడ్పీటీసీ బుల్లెట్ బాబు గారు మండల కాంగ్రెస్ నాయకులు గుడిపూడి బుచ్చిరామయ్య, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగుడిపూడి ఝాన్సీ రాణి, కందుల బాలచందర్, గంట వెంకట్రావు, గ్రామ కాంగ్రెస్ నాయకులు కందుల శంకరయ్య, గంట కృష్ణ, శ్రీను, లక్షమయ్య, మస్తాన్, వీరబాబు తదితరులు పూలు చల్లి నివాళులు అర్పించారు.



### వాసవి క్లబ్ గవర్నర్ గా

# చారుగుల్లా శ్రీనివాస్

**టీ మీడియా, నవంబర్ 20,భద్రాచలం :** ఖమ్మం పట్టణం వాసవి గార్డెన్స్ లో జరిగిన నూతన సంవత్సరం 2026 కాలానికి ఉమ్మడి ఖమ్మంజిల్లా గవర్నర్ నియామక ప్రక్రియలో భాగంగా భద్రాచలం వాస్తవ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ తాజా మాజీ అధ్యక్షులు, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ అయిన చారుగుళ్ళ శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ సందర్భంగా ఇటు భద్రాచల పట్టణం, జిల్లా వ్యాప్తంగా ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చారుగుళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ డిస్ట్రిక్ట్ వి 106 ఏ ను సేవా కార్యక్రమాల్లో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ లో ప్రథమ స్థానంలో ఉంచడానికి శాయశక్తుల ప్రయత్నిస్తానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం వాసవి క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు తోకల నాగేశ్వరరావు, అద్దంకి శ్రీనివాసమూర్తి, రీజియన్ చైర్మన్ సీమకుర్తి రాజ మనోహర్, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ రేపాక ధనుంజయ రాజ మనోహర్, సముద్రాల అనిల్ కుమార్ పెనుగొండ సంతోష్ ధూప కుంట్ల అనిల్ మరియు ఇతర వాసవి క్లబ్ నాయకులు పాల్గొన్నారు.. ఈ కార్యక్రమానికి ఎన్నికల నిర్వహకులుగా గుమ్మడవెల్లి శ్రీనివాస్, ఎలక్షన్ ఆఫీసర్ గా కడవెండి శ్రీనివాస్, రేగురి హనుమంతరావు, దోసపాటి వెంకటేశ్వరరావు, పోలిశెట్టి శ్రీ శివ కుమార్, కొత్త వెంకటేశ్వరరావు సభ్యులుగా వ్యవహరించడం జరిగింది.



## నారాపొంగు సైదులు కు సన్మానం

**టీ మీడియా, నవంబర్ 20, ముదిగొండ :**బోనకల్ మండల కేంద్రంలో నవ శకం వ్యవస్థాపక అధ్యక్షులు మేకల రమేష్ అంబేద్కర్ సేవా సంఘం అధ్యక్షులు అంబేద్కర్ నాగరాజు, బోనకల్ మండల ఇన్చార్జ్ తోటపల్లి సురేష్ ఆధ్వర్యంలో నారాపొంగు సైదులు కు సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా నవ శకం వ్యవస్థాపక అధ్యక్షులు మేకల రమేష్ మాట్లాడుతూ నారాపొంగు సైదులు ఒక రిపోర్టర్ గా పేదలకు వృద్ధులకు చేస్తున్న మంచి పనిని వివిధ రకాలుగా తనకు తోచినంతలో, సహాయపడుతున్న, సైదులు ను సన్మానించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో చింతకాని మండలం నవ శకం ఇన్చార్జి, అంబేద్కర్ నాగరాజు,తోటపల్లి సురేష్, చింతకాని మండలం మాజీ ఎంపీపీ, పూర్ణయ్య,మధిర నియోజకవర్గం స్వేరో అధ్యక్షులు శాంపొంగు శ్యామ్, బోనకల్ సిపిఐ మండల అధ్యక్షులు వెంగళ ఆనందరావు, కలకోట ఎంపిటీసీ కనకయ్య,ఎమ్మార్పీఎస్ నాయకులు తోటపల్లి తిరుపతిరావు, ఎమ్మార్పీఎస్ నాయకులు మర్రి కరణం, మాగి ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాగి ముఖేష్, ఇరుగు పుల్లారావు, మధిర నియోజకవర్గం ఆర్సి రిపోర్టర్ మంద అశోక్, అరుణ్, సిపిఐ నాయకులు ఏసు, బోనకల్ మండల రిపోర్టర్ అంతోటి రవి, నాగిలిగొండ కాంగ్రెస్ నాయకులు రాజశేఖర్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



## కామాంధులను కఠినంగా శిక్షించాలని ధర్నా

**టీ మీడియా ,నవంబర్ 20, నెల్లికుదురు:** మండలంలోని రామన్నగూడెం లో 62 సం.ల వృద్ధ మహిళ కళ్లెపు పద్మను మంగళవారం రాత్రి అత్యాచారం చేసి హత్య చేసిన కామాంధులను కఠినంగా శిక్షించాలని కోరుతూ మహిళా సంఘాల మహిళలు రామన్నగూడెం లో ప్రధాన రహదారిపై గురువారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ సభ్య సమాజం తలదించుకునేలా వృద్ధురాలని కూడా చూడకుండా రేప్ చేసి చంపి వేయడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే దుండగులను పట్టుకొని బహిరంగంగా శిక్షించాలని కోరారు.



## మునిగలవీడులో ఎమ్మెల్యే పలువురిని పరామర్శ

**టి మీడియా, నవంబర్ 20, నెల్లికుదురు:**మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం మునిగల వీడులో ఎమ్మెల్యే డా.భూక్య మురళి నాయక్ గురువారం పార్టీ నాయకులతో కలిసి పలు కుటుంబాలను పరామర్శించారు. మాజీ సర్పంచి కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇసంపెల్లి బిక్షం కన్ను మూయగా భౌతికకాయాన్ని సందర్శించి ఈ కుటుంబాన్ని ఓదార్చారు. సహాయం అందించి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం అనారోగ్యానికి గురైన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు ఇసం పల్లి వెంకటేష్ తండ్రి ఎల్లయ్యను,బొల్లికొండ పెద్ద వెంకటయ్య,తుప్పతూరి సారధి లను పరామర్శించి ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీశారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, జిల్లా,మండల నాయకులు బాలాజీ నాయక్,జెల్ల వెంకటేష్,ఇసంపల్లి వెంకటేష్, బెల్లి నరసయ్య,తుప్పతూరి రాజు,సతీష్ యాదవ్, నాగరాజు,శ్రీనివాస్,మాదరిప్రశాంత్, బొల్లి నర్సయ్య, నాగరాజు, చిరంజీవి, యాకయ్య,ప్రవీణ్,రాజశేఖర్,మల్లయ్య, ప్రభాకర్,సంపత్, ఉపేందర్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు. అంతగా ఉన్నప్పుడు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎడెల్ల యాదవ రెడ్డి బిక్షం భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.ఆయన వెంట జగన్ తదితరులు ఉన్నారు.

## ఫుట్‌పాత్‌లను తోడేస్తున్నారు.

**మొదటిపేజీ తరువాయి**

ప్రతి వీధిలో స్థానికంగా ఉన్నటువంటి రాజకీయ నాయకులు కొత్త గా,సిమెంట్ రోడ్లను వేసిన తరుణంలో మరల వాటిని పెకిలించి కిన్నెరసాని లేదా భగీరథ పేరిట తవ్వకాలు చేపట్టి,ఆ మార్గాన్ని పూర్తిగా ధ్వంసం చేసి రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగిస్తున్నారు. ఒకరు సిమెంట్ రోడ్లు వేస్తే, మరొకరు, వాటిపైన పైపులను అమర్చి మరల రోడ్లు వేయకుండా అలా గాలికి వదిలేస్తున్నారు, ప్రజా సేవే మా ధ్యేయం అని చెప్పుకుంటున్న నాయకులు, ప్రజల ప్రాణాలతో చెలగాటం ఉండటం ఎంతవరకు స మంజసం అంటున్నారు. ప్రాణాలతో చెలగాటం ఆడటం,ఎంతవరకు సమంజసం అంటున్నారు స్థానికులు.మమేకమై పరిపాలన సాగించాలని,ప్రజల పట్ల అంకిత భావం,ప్రజల ఆరోగ్యాలకు రక్షణ లేక వాటి ని ఇలా గాలికి వదిలేస్తున్నారని వాపోతున్నారు. జెసిబి లతో త్రవ్వకాలు చేపట్టి నేషనల్ హైవేకి ఇరువైపులా ఫుట్ పాతూ లను, సైతం పెకిలించి ఆ ప్రాంతంలో పైపులను అమర్చి కాలినడకన బాట లేకుండా చేస్తున్నారు. దీనిపై పాదాచార్యులు గట్టిగా మండి పడుతున్నారు. ఇక జాతీయ రహదారికి ఇరువైపులా కాలువలు సైతం లేక, దుకాణాంతారులు నాన దుకాణాందారులు నాన ఇబ్బందులు పడుతున్నారు. ఎన్నో ఏళ్లుగా నేషనల్ హైవేపై డ్రైనేజీ లేక రాంపురం పట్ట ణ ప్రజలు ఇబ్బందులు పడుతున్న పట్టించుకోని నేషనల్ హైవే సిబ్బంది ఆర్ అండ్ బి సిబ్బంది, మునిసిపల్ అధికారులు మాత్రం ముక్కు పిండి పన్నులు వసూలు చేయడం అత్యంత దారుణమైన పరిస్థితి అనే పాఠకు లు ఆరోపిస్తున్నారు. ఫుట్పాతుల పక్కన ఉన్నటువంటి డ్రైనేజీలు నీటి సరఫరా లేక అత్యంత దారుణమైన దుర్గంధం వెదజల్లే ప్రజలను రోగాల పాలు చేయడం ఇది ప్రభుత్వానికి ప్రభుత్వ అధికారులకు సరైన పద్ధతి కాదని హెచ్చరిస్తున్నారు ప్రజలు. ఇలాంటి తరుణంలో వాటిని పట్టించుకునే నాధుడే లేడు. కాలినడకబాటపై పైపులైన్లు అమర్చడం ఏమిటని స్థానికులు పత్రికముకంగా ప్రశ్నిస్తున్నారు. రోడ్డు కిరువైపులా,పైపులైను అమర్చి వారి దారిన వారు వెళ్ళిపోతున్నారు. పాదాచారులు, రోడ్డుపై నడిస్తే పలు యాక్సిడెంట్లు జరిగే అవకాశం లేకపోలేదు.మిషన్ భగీరథ పేరిట కోట్ల రూపాయలు దండుకుంటున్నారు,అని ఆరోపణలు కూడా లేకపోలేదు. దీనిపై సంబం ధిత అధికారులు ఏఈ డి ఈ, స్ ఈ,లు ఆర్ అండ్ బి అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు.సంస్థ రోడ్డుకి ఇరువైపుల ఉన్న ఫుట్ పాత్ తిరిగి ఎవరు పునరుద్ధరించాలి. ప్రజాధనాన్ని వృధా చేయడమంటే ఇది కాదా అని ప్రశ్నిస్తున్నారు పాఠకులు. ఒకవైపు రోడ్ల మరమ్మ త్తులు లేక గుంతలతో నిండిపోయి నిత్యం ఎక్కడో ఒక దగ్గర ప్రాణాలు పోయే పరిస్థితి ఏర్పడుతుంది.ఇలాంటి సంఘటన నిత్యం మనకు కనిపిస్తున్నాయి. ఇకనైనా ఈ భగీరథ పనులను సరైన సమయంలో పూర్తిచేసి ప్రజలకు ఎటువంటి ఇక్కట్లు కలగకుండా చూడాలి. వీలైనంత త్వరగా, పూర్తి చేసి వాటిని వెంటనే ప్రజలకు అందుబాటులోకి తేవాలని కోరుకుంటున్నారు ప్రజలు.




## సబ్ జైలులో కీచక కానిస్టేబుల్

### గర్భవతిని చేసి, టార్చర్ పెట్టి అభాషన్

**టి మీడియా,నవంబర్ 20, మిర్యాల గూడ:**హుజూర్నగర్ కు చెందిన ఓ మహిళను మాయ మాటలతో పలుమార్లు అత్యాచారం చేసిన ఘటన మిర్యాలగూడ వెలుగులో.పెళ్లి చేసుకుంటానని నమ్మించి ఓ యువతిని గర్భవతిని చేసి, మిత్రులతో కలిసి టార్చర్ పెట్టి అబార్షన్ టాబ్లెట్ లా ద్వారా గర్భాన్ని తొలగించాడని యువతి ఆరోపణ.రోజూ శారీరక%–%మానసిక వేధింపులకు గురైనట్లు నిన్న జిల్లా ఎస్పీ కు సదరు మహిళ ఫిర్యాదు.ఫిర్యాదుతో తన డొంక కదులుతుందని భావించి యువతి కుటుంబ సభ్యులకు బెదిరింపులు చేయిస్తున్న కీచకుడు.రాజకీయ నేతల ప్రభావంతో పిటిషన్ వెనక్కి తీసుకోవాలనే తీవ్ర ఒత్తిడి...గతంలో కూడా పలుమార్లు పాల్కురి నాగరాజు అవినీతి ఆరోపణలపై సస్పెండ్ చేసిన జైళ్ళ శాఖ.మహిళా రక్షణ చట్టాల పట్ల నిర్లక్ష్యం చూపిన ఈ ఘటనపై వెంటనే విచారణ ప్రారంభించాలని మహిళా సంఘాల డిమాండ్.పోలీస్ శాఖ ఉన్నతాధికారులు అత్యవసరంగా జోక్యం చేసుకుని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్... ఆ మహిళకు తక్షణ భద్రత కల్పించి, స్వతంత్ర విచారణ కమిటీ ఏర్పాటు చేయాలని ప్రజాసంస్థలు, మహిళ సంఘాలు కోరుతున్నాయి..



## మోడల్ స్కూల్‌ను సందర్శించిన అడిషనల్ డైరక్టర్

**టీ మీడియా, నవంబర్ 20, సింగరేణి (కారేపల్లి) :** కారేపల్లి మోడల్ స్కూల్ ను మోడల్ స్కూల్ అడిషనల్ డైరక్టర్ శ్రీనివాసచారి గురువారం సందర్శించారు. స్కూల్‌లో లైబ్రరరీ, టాయిలెట్స్, స్పోర్ట్ రూమ్, కిచెన్ రూమ్ తనిఖీ చేశారు. లైబ్రరరీ, స్పోర్ట్ వస్తువుల వినియోగంపై ఆరా తీశారు. టాయిలెట్స్ పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. మోడల్ స్కూల్ వసతి గృహం, పాఠశాల పరిసరాలను తిరిగి పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అడిషనల్ డైరక్టర్ వెంట ఎంఈవో దుగ్గిరాల జయరాజు, సీఎంవో ప్రవీణ్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎలియట్ ప్రేమ్‌కుమార్,ఎంఐఎస్ మోతీలాల్, ఎంసీవో విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## సిసిఐ కేంద్రంలో కౌలు రైతులకు అవకాశం

**టీ మీడియా, నవంబర్ 20, ఖమ్మం గ్రామీణ:** డోర్నకల్ మండలం అందనాలపాడు గ్రామపంచాయతీ దుబ్బగడ్డ తండా కు చెందిన భూక్య కరుణ వ్యవసాయ మార్కెట్ కమిటీ మద్దులపల్లి పరిధిలోని భాగ్యలక్ష్మి కాటన్ ఇండస్ట్రీస్ వద్దకు రైతుకు చెందిన 8 ఎకరాలు కౌలుకు తీసుకొని పత్తి అమ్ముకునేందుకు చాలా ఇబ్బందులు పడ్డ ఆ రైతు కుటుంబం తెలంగాణ ప్రభుత్వం కౌలు రైతులకు అవకాశం కల్పించడంతో నిన్న స్లాట్ బుక్ చేసుకుని పత్తిని అమ్ముకున్నారు. దళారుల బారిన పడకుండా గిట్టుబాటు ధరకు పత్తిని అమ్ముకోవడంతో ఆ మహిళా రైతు సంతోషం వ్యక్తం చేస్తుంది.



## దారుణ హత్య..

పనిచేస్తుంది. ఈ నేపథ్యంలో బుధవారం రాత్రి గట్టయ్య సెంటర్లో ఉంటున్న సాయి వాణి ఇంటికి వెళ్లడంతో ఇద్దరి మధ్య తీవ్రస్థాయిలో గొడవ జరిగింది. అయితే గురువారం ఉదయం మళ్లీ ఇంటికి రావడంతో ఇద్దరి మధ్యలో గొడవ తలెత్తడంతో భాస్కర్ వెంట తెచ్చుకున్న కత్తితో ఒక్కసారిగా మీద పడి గొంతును కోశాడు. ఈ నేపథ్యంలో అడ్డుగా వచ్చిన కూతురుపై దాడికి తెగబడ్డారు. దీంతో కూతురు తీవ్రంగా గాయపడింది. దీంతో స్థానికులు భాస్కర్‌కు దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు గాయపడి కూతుర్ని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా, మృతి చెందిన సాయి వాణిని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## సమన్వయంతో

దర్శించే విధంగా ఏర్పాటు చేయాలని, మరియు గిరిజన సాంప్రదాయ వంటకాలు, వస్తువులు ప్రతిబింబించే విధంగా ఎస్ హెచ్ జి మహిళలు మరియు ఆదివాసి గిరిజన మహిళలతో గోదావరి కరకట్టలపై స్టాల్స్ ఏర్పాటు చేసి సాంప్రదాయకమైన గిరిజన వంటకాలు ప్రదర్శించేలా చూడాలని అన్నారు. ఎక్సైజ్ శాఖ తరపున తెప్పోత్సవం ఉత్తర ద్వార దర్శనం అయిపోయే వరకు భద్రాచలం తో మొదలుకొని ఏకపాక వరకు బార్ షాపులన్నీ బంద్ చేయాలని, ఐటీసీ వారి సహకారంతో గ్రామపంచాయతీ సిబ్బంది సమన్వయం చేసుకొని గోదావరి బ్రిడ్జి పై సీట్ లైట్లు ఏర్పాటు చేయాలని, ఈ సంవత్సరం భక్తులు ఎవరు ప్లాస్టిక్ కవర్లు వినియోగించకుండా చూసి జూట్ బ్యాగులు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది భద్రాచలం పట్టణంలో డస్ట్ బిన్ లు ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ సంవత్సరం గోదావరిలో బోటింగ్ పాయింట్ లైఫ్ జాకెట్లు అందుబాటులో ఉంచి గజఈతగాళ్లను సిద్ధం చేసి పర్యాటకులు నామమాత్రం రుసుముతో గోదావరిలో విహరించేలా తగిన ఏర్పాట్లు చేయాలని అన్నారు. భక్తులకు సరిపడా ప్రసాదం కౌంటర్లు లడ్డు కౌంటర్లు ఏర్పాట్లు చేయాలని, యాత్రికులు చిన్న పిల్లలు తప్పిపోయిన సమాచారం అందించడానికి ప్రధానమైన కూడళ్లలో సమాచార కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు.ఈ సమావేశంలోజిల్లా ఐటీడీఏ పీవోబి.రాహుల్, సబ్ కలెక్టర్ మ్రినాలి శ్రేష్ట,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, దేవస్థానం ఈఓ దామోదర్ రావు,కొత్తగూడెం ఆర్డీవో మధు, డీఎస్పీ పాల్వంచ సతీష్ మరియు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించే ధాన్యం కేటాయింపు

ధాన్యం కేటాయింపు పై నిర్ణయం తీసుకుంటామని అన్నారు. 10 శాతం బ్యాంకు గ్యారంటీ, పెండింగ్ యాసంగి రైస్ డెలివరీ పూర్తి చేయని పక్షంలో రైస్ మిల్లులకు గోడౌన్ ట్యాగ్ చేయడం జరగదని అన్నారు. ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ ధాన్యం తీసుకున్న ప్రతి రైస్ మిల్లర్ తప్పనిసరిగా యాసంగి కేటాయింపు తీసుకోవాల్సి ఉంటుందని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి సీజన్ లో 2 నుంచి 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రైస్ మిల్లర్లకు కేటాయించాల్సి ఉంటుందని, దీనికి అనుగుణంగా మిల్లర్లు కొల్లేటరల్ బ్యాంకు గ్యారంటీ సిద్ధం చేసుకోవాలని అన్నారు. రైస్ డెలివరీకి సంబంధించి గోదాముల సమస్య పరిష్కారం కోసం నూతన గోదాముల నిర్మాణం చేపట్టామని అన్నారు. రైస్ మిల్లులకు ఉన్న వివిధ సమస్యల సంబంధించి దరఖాస్తులు అందిస్తే ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందని అన్నారు. సమావేశంలో జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు బొమ్మ రాజేశ్వర రావు మాట్లాడుతూలి ప్రతి సీజన్ 1,70,000 మెట్రిక్ టన్నులకు పైగా బియ్యం సరఫరా చేయాల్సి ఉంటుందని, ఇక్కడ గోదాముల ప్లేస్ సరిపోయేంత లేదని అన్నారు. గోడౌన్ సమస్య వల్ల దూర ప్రాంతాలకు బియ్యం డెలివరి సమయంలో రవాణా ఖర్చులు అందించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, సంబంధిత అధికారులు, మిల్లర్ లు, తదితరులు పాల్గొన్నారు.